www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:56, ఆదివారం, 17.12.2023

దశాబ్ద కాలంగా
విజయప్రస్థానం

- భారీ ప్రాజెక్టులకు చిరునామాగా వాసవి గ్రూప్..
- యెర్రం విజయ్ కుమార్ సారథ్యంలో రియల్ ఎస్టేట్‌లో దూకుడు



..మిగతా 3 లో

# సభలో బిగ్ ఫైట్

## సీఎం రేవంత్ వర్సెస్ కేటీఆర్

- తెలంగాణలో డ్రగ్స్ మాఫియా
- ఇందుకు బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం
- అసెంబ్లీలో ఆసక్తికర చర్చ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఉమ్మడి ఏపీలో గంజాయి, డ్రగ్స్ మాఫియా లేకుండే.. ఏదో చోట లిక్కర్ సమస్య ఉండేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కానీ టీఆర్ఎస్ పాలనతో రాష్ట్రంలో ఎటు చూసినా గంజాయి దాడు లేనని, సింగరేణి కాలనీలో పసిపాపపై గంజాయి మత్తులో లైంగిక దాడి జరగడం దురదృష్టకరం అన్నారు. తెలంగాణలో దొరుకుగుతున్న డ్రగ్స్ కు బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శిం చారు. డ్రగ్స్ కు సంబంధించి సిట్ ఏర్పాటు చేసి, ఆ అధికారిని అర్థాంతరంగా ఎక్కడికి పంపించారని ప్రశ్నించారు. విచారణలో లోపాలను బయటపెట్ట డానికి గతంలో హైకోర్టును ఆశ్రయించామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా గత ప్రభుత్వం డ్రగ్స్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఫోన్లు, ల్యాప్ ట్యాప్ లు, హార్డ్ డిస్కులను ఈడీకి ఇవ్వలేదని ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించిన మాట నిజం కాదా అని రేవంత్ రెడ్డి నిలదీశారు. పంజాబ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ నాశనం చేసిందని, పేద మహిళలు సైతం కుటుంబంలో మగవారికి డ్రగ్స్ కోసం డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. కనుక రాష్ట్రం లో డ్రగ్స్, గంజాయి లాంటివి లేకుండా చూడాలని, వారి వెనుక ఎంత పెద్దవారున్నా బయటకు లాగి చర్యలు తీసుకుందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కానీ ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండగా, ప్రతిపక్షాలు దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారని రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ కౌంటర్..**

డ్రగ్స్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో చేసిం దన్నట్లు మాట్లాడుతున్నారు, కానీ సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడే టీఎస్ న్యాబ్ ను అడిషనల్ డీజీపీ స్థాయి వ్యక్తి సీవీ ఆనంద్ ను అపాయింట్ మెంటె చేశామ న్నారు. పంజాబ్ లో నిన్న మొన్నటివరకు అధికా రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని రేవంత్ కు తెలియదన్నారు. ఉడ్తా పంజాబ్ అనే సినిమా కూడా పంజాబ్ లో డ్రగ్స్ సమస్యపై వచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. డ్రగ్స్ పై చర్యలు, ఉక్కుపాదం మోపాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేకుండా యాంటో నార్కో టిక్ బ్యూరో లాంటివి ఎందుకు ఏర్పాటు చేస్తాం, సీవీ ఆనంద్ లాంటి అధికారికి బాధ్యతలు ఎందుకు అప్పగిస్తామన్నారు కేటీఆర్.

షీ టీమ్స్, డ్రగ్స్ కు సంబంధించిన అంశంపై సైతం కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భిన్నాభిప్రాయాలు అని ప్రస్తావించారు. మేం మా అభిప్రాయాలు చెప్పనిదే భిన్నాభిప్రాయాలు ఎలా వచ్చాయో తనకు తెలియడం లేదన్నారు. తాము ఏర్పాటు చేసిన సంస్థపై కాంగ్రెస్ క్రెడిట్ కోసం ప్రయత్నిస్తుందన్నారు. మేం ఏం మాట్లాడినా మేనేజ్ మెంట్ కోటా అని అంటున్నారు. అయితే ఢిల్లీకి వెళ్లి టీపీసీసీ చీఫ్ పదవి తెచ్చుకున్నది ఎవరు, పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ఆ పదవి తెచ్చుకున్నారని ఆ పార్టీ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారని మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు.

డ్రగ్స్ విషయంపై సహకరించాలని కోరితే పరివర్తనలో మార్పు వస్తుందని భావించానని, కానీ కేటీఆర్ తనను నిరాశ పరిచారని రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీఎస్ న్యాబ్ అని పేపర్ పై వివరాలు పొందుపర్చి, సీవీ ఆనంద్ కు అడిషనల్ ఛార్జ్ ఇచ్చారని రేవంత్ చెప్పారు. 300 మంది సిబ్బందిని ఇస్తే డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతామని సంబంధిత అధికారి ప్రభుత్వానికి చెబితే.. ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని రేవంత్ రెడ్డి అసలు విషయాన్ని వెల్లడించారు. సిబ్బంది, వాహనాలకు ఎంత ఖర్చయినా వెచ్చించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. డ్రగ్స్ లాంటి విషయాల్లోనూ రాజకీయాలు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు.

# కాంగ్రెస్ హయాంలో రైతులకు దగా

- 8,198 మంది రైతులు చనిపోయారు
- కాలిపోయే మోటర్లు. పేలిపోయే ట్రాన్స్ ఫార్మర్లు
- ఇదే వాళ్ల చరిత్ర
- నేను మేనేజ్ మెంట్ కోటా అయితే రేవంత్ పేమెంట్ కోటా
- అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

20092013 మధ్య కాలంలో కాంగ్రెస్ పరిపాలనలో 8,198 మంది రైతులు కరెంట్ షాకులతో చనిపోయారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇది తాను చెప్పడం లేదని, ఈనాడు పత్రికలో వచ్చిన కథనాన్నే చెబుతున్నానని కేటీఆర్ తెలిపారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు. నిన్న గవర్నర్ ప్రసంగంలో విద్యుత్ రంగం గురించి చాలా అవాస్తవాలు చెప్పారు. వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉంది. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, అర్ధరాత్రి వచ్చే కరెంట్ కోసం బావుల కాడికి పోవుడు. 2009 నుంచి 2013 మధ్యలో 8198 మంది రైతులు కరెంట్ షాకులతో చనిపోయారు రైతులు. ఇది ఈనాడులో వచ్చిన వార్త అని కేటీఆర్ తెలిపారు. గత పదేండ్ల కాలంలో పాలమూరులో వలసలు బంద్ అయినాయి. రాష్ట్రంలో వరి నాట్ల కోసం 14 రాష్ట్రాల నుంచి కూలీలు వచ్చి నాట్లు వేస్తున్నారు. ఫ్లోరోసిస్ నుంచి నల్లగొండ ప్రజలకు కేసీఆర్ విముక్తి కల్పించారు. ఫ్లోరోసిస్ రహిత రాష్ట్రంగా కేంద్రం ప్రకటించింది. నేతన్నల ఆత్మహత్యలు బంద్ అయినయ్. నేడు సిరిసిల్ల సిరిశాలగా మారింది. సంక్షేమంలో స్వర్ణయుగం సృష్టించాం. 200 ఉన్న పెన్షన్‌ను 2 వేలు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో అంకాపూర్, గంగాదేవిపల్లి గురించి చెప్పేవారు. అది కూడా ఆ గ్రామస్తులు అభివృద్ధి చేసుకున్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జాతీయ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం గెలుచుకున్నాం. పల్లెప్రగతితో పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు కేటీఆర్. ఓట్ల కోసం బస్సులు ఫ్రీ, బంగారం ఫ్రీ, బండి ఫ్రీ అని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. గత పదేండ్లలో రక్తాన్ని రంగరించినం.. మెదళ్లను కరిగించినం, ప్రాణం పెట్టి పని చేసినం కాబట్టే ఇవాళ ఒక్కొక్క రంగంలో తెలంగాణ భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచింది. మా ప్రభుత్వ పనితీరు వల్ల ఐటీఐఆర్ లేకున్నా 2022 23 ఏడాదికి 2 లక్షల 41 వేల కోట్లకు ఐటీ ఎగుమతులకు చేరుకున్నాం. బీజేపీ మోకాలడ్డు పెట్టినా సాధించిన ఘనత మా ప్రభుత్వానిది అని కేటీఆర్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక మొదటి కేబినెట్‌లోనే మెగా డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. జాబ్ క్యాలెండర్ అన్నారు. దాని మీద అతిగతి లేదు. మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఆ ఉద్యోగాల వివరాలు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నా. చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్ 40 వేల ఉద్యోగాలు ఇస్తానని చెప్పాడు. అక్కడి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ హామీలను నిలబెట్టుకోవాలని కోరుతున్నా. మేం చేసిన దాని కంటే బ్రహ్మాండంగా చేసుకోండి అని కేటీఆర్ సూచించారు.

## శాసనసభ సమావేశాలు డిసెంబర్ 20కి వాయిదా

విశాలభారతి,స్టేట్ బ్యూరో:తెలంగాణ శాసనసభ సమావేశాలు డిసెంబర్ 20కి వాయిదా వేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. గవర్నర్ తమిళిసై ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఆమోదం తరువాత తెలంగాణ శాసనసభ బుధవారానికి వాయిదా పడింది. అంతకుముందు సభలో వాడివేడిగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్, పేపర్ లీకేజీ, ప్రగతి భవన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మార్పులు లాంటి అంశాలపై ప్రసంగించగా.. మాజీ మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో బదులిచ్చే ప్రయత్నం చేశారు.



# కేటీఆర్ అలా మాట్లాడొద్దు

- కూలిపోతుందని శాపనార్థాలు పెట్టడం ఏమిటి?
- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఓడిపోవడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగం. ఈ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో చూస్తాం..' అని అనడం మంచిది కాదని.. కొత్త ప్రభుత్వానికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. పాత ప్రభుత్వం ఎందుకు విఫలమైందో కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలన చేసి పని చేయాల్సి ఉంటుందన్నారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కూనంనేని మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. 'బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ కలిపి 54 మంది ఎమ్మెల్యేలం ఉన్నామని కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. 2020లో 17 రోజులు, 2023లో 11 రోజులు మాత్రమే సభ నడిచింది. అసెంబ్లీని ఎక్కువ రోజులు నిర్వహించేలా చూడాలి. నిర్మాణాత్మకంగా సభలో సభ్యులు మాట్లాడాలి. సభ్యుల మాటలు ఆరోగ్యదాయకంగా ఉండాలి. వ్యక్తిగత దూషణకు వెళ్లకుండా సభను పక్కదారి పట్టించకుండా మాట్లాడాలి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారు. జలయజ్ఞానికి నిధులు వాటంతట అవే సమకూరాయి. హామీలు నెరవేర్చేందుకు డబ్బు ఇబ్బంది కాదు. కేంద్రం నుంచి రాష్ట్రానికి చాలా నిధులు రావాలి'' అని అన్నారు.



ప్రజల నమ్మకానికి ,విశ్వాసానికి మారుపేరైన వాసవి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ యెర్రం విజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విశాలభారతి డైరెక్టర్ మాదారపు అశోక్, ఎడిటర్ గడ్డం శ్యామ్

# ప్రజాస్వామ్యం ఖూనీ

- ప్రతిపక్షాలకు మాట్లాడే చాన్స్ ఇవ్వడం లేదు
- మంత్రులు, అసత్యాలు మాట్లాడారు
- రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటాయి
- మాజీ మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. శనివారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష సభ్యులకు కనీసం మాట్లాడే అవకాశం కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ను విమర్శించే నైతిక అర్హత కాంగ్రెస్ కు లేదని, పూర్తి ప్రజాస్వామ్యంగా ఉంటామని చెప్పిన కాంగ్రెస్ నేతలు ప్రతిపక్షాల గొంతు నొక్కారని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులకే కాదని, బీజేపీ, ఎంఐఎం సభ్యులకు కూడా మాట్లాడే అవకాశం లేదని చెప్పారు. అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి సహా, మంత్రులు అసత్యాలు మాట్లాడారని విమర్శించారు. ఎన్నికల సభల్లో చెప్పినట్లు అబద్ధాలు చెప్పారని దుయ్యబట్టారు.

**సీఎంపై విమర్శలు**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు గుప్పించారు. 'పీవీ నర్సింహారావును ఢిల్లీ నాయకత్వం అవమానిస్తే నోరు విప్పలేదు. ఆనాడు టి .అంజయ్యను రాజీవ్ గాంధీ ఎలా అవమానించారో మర్చిపోయారా.?. మేం ప్రతి కార్యక్రమంలో అమరవీరులను తలుచుకుంటూనే ఉంటాం. సమైక్యవాదుల అడుగులకు మడుగులు ఒత్తింది రేవంత్ రెడ్డి. విపక్ష నేతలు మాట్లాడకుండా సభను వాయిదా వేసుకుని పారిపోయారు.' అంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటాయని, కానీ చేతలే గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. తప్పులు ఎత్తి చూపుతున్నందుకే సభలో తమను మాట్లాడనీయకుండా చేశారని అన్నారు.



**'మూడుసార్లు మైక్ కట్ చేశారు'**

అసెంబ్లీలో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రభుత్వం చూసిందని హరీష్ రావు విమర్శించారు. 'సీఎం రేవంత్ రెడ్డి గంటన్నర సేపు మాట్లాడారు. మేం పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తితే స్పీకర్ మా మైక్ కట్ చేశారు. క్లారిఫికేషన్ కు కూడా అవకాశం లేదు. సీఎం మాట్లాడిన తర్వాత క్లారిఫికేషన్ ఇచ్చేందుకు అవకాశం ఇస్తామని చెప్పి 3 నిమిషాల్లో మూడు సార్లు మైక్ కట్ చేశారు.' అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అమరులకు నివాళిగా సచివాలయం ఎదుటే అమరవీరుల స్మారకాన్ని నిర్మించుకున్నామని, ఆ ఘనత కేసీఆర్ కే దక్కుతుందని చెప్పారు. ఆనాడు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని అడుగడుగునా వ్యతిరేకించి, ఇవాళ ఉద్యమకారులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో తెలంగాణ 6.59 శాతం వృద్ధి సాధించి దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని, నీతి ఆయోగ్ నివేదికలో ఈ విషయం స్పష్టమైందని గుర్తు చేశారు.

# కేసీఆర్‌ఫ్యామిలీ పాస్‌పోర్టులు సీజ్‌చేయాలి

- లేకపోతే దేశం వదిలి వారు పారిపోతారు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి 'బండి'
- ఎలక్షన్‌తర్వాత దూకుడు పెంచిన సంజయ్
- కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ ముందుకు..
- పార్లమెంట్ ఎన్నికల కోసం సమాయత్తం
- తాజాగా 7 సెగ్మెంట్లలో కీలక సమావేశం
- 20 వేల మంది కార్యకర్తలతో ఈ నెలాఖరున మీటింగ్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నేతలు విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని.. వాళ్ల పాస్‌పోర్టులు సీజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 'అధికారం పేరిట కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నాయకులు ప్రజల సొమ్మును దోచుకుతిన్నారు. అవినీతి భాగోతాలు బయటపడతాయనే భయం వాళ్లలో ఉంది. అందుకే వాళ్ల పాస్‌పోర్టులు సీజ్ చేయండి. లేకుంటే దేశం విడిచిపోయే ప్రమాదం ఉంది' అని బండి సంజయ్ అన్నారు. బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణను అప్పగించామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం సిగ్గు చేటని మండిపడ్డారాయన.

**బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే!**

పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు. దేశమంతా మోదీ హవా నడుస్తోంది. ముచ్చటగా మూడోసారి 350 సీట్లతో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి రావడం

..మిగతా 2 లో

# కేసీఆర్ ఫ్యామిలీ పాస్‌పోర్టులు సీజ్‌చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఖాయం. దేశవ్యాప్తంగానే కాదు.. తెలంగాణలోనూ కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉండనుంది. బీఆర్ఎస్ అడ్రస్ ఇక గల్లంతే. పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని బీజేపీ కార్యకర్తలకు బండి సంజయ్ పిలుపు ఇచ్చారు.

**పార్లమెంట్ఎన్నికలకు సిద్ధం**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్.. ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగుతున్నారు. గత ఎన్నికల కంటే భారీ మెజారిటీ కోసం ప్లాన్ చేస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏడు సెగ్మెంట్లలోని పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం తీసుకువచ్చే వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. ఎంపీ ఎన్నికల నాటికి గ్రౌండ్ లెవల్‌లో పటిష్ట పర్చుకోవాలన్న లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలు వేస్తున్నారు. లోక్ సభ పరిధిలో కేంద్రం నుంచి మంజూరు చేయించిన నిధుల వివరాలను కూడా ప్రజలకు చేరవేయాలని భావిస్తున్నారు. తాజాగా ఏడు సెగ్మెంట్లలోని పార్టీ శ్రేణులతో కీలక సమావేశం కూడా ఏర్పాటు చేసి క్యాడర్‌కు దిశానిర్ధేశం చేశారు.

బండి సంజయ్ ఎంపీ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే పనిలో పడ్డారు. లోక్‌సభ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో పార్టీ శ్రేణులు కార్యక్షేత్రంలోకి దిగాలని పిలుపునిచ్చారు. ప్రత్యర్థి పార్టీల కంటే ముందే ఎన్నికల రణరంగలోకి దూకిన సంజయ్ బూత్ లెవల్లో పార్టీ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది. రానున్న లోక్ సభ ఎన్నికల నాటికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం జరగాలని సంకల్పించిన ఆయన ఆ దిశగా క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో పాటు కేంద్రం ద్వారా ఇప్పించిన నిధులకు సంబంధించిన వివరాలను కూడా పార్టీ శ్రేణులకు ఇచ్చి తాము చేసిన అభివృద్ధి గురించి ముందస్తుగానే వివరించాలని సంజయ్ సూచించారు. గ్రామ గ్రామాన కూడా అభివృద్ధి పనులకు సంబంధించిన చర్చ జరిగే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని బండి సంజయ్ భావిస్తున్నారు.

శనివారం ఏడు సెగ్మెంట్లలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల చివరి వారంలో 20 వేల మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహించడానికి ప్లాన్ చేస్తున్నారు. బండి సంజయ్ పలు అంశాలను వారికి వివరించారు. జాతీయ భావమే కాదు కేంద్రం ద్వారా నిధులు ఇప్పించడంలోనూ ముందు వరసలో నిలిచిన విషయాన్ని ప్రజలకు చేరవేసినట్టయితే సునాయసమైన విజాయాన్ని మరో సారి అందుకోవచ్చని బండి సంజయ్ అంచనా వేస్తున్నారు. ఇందులో భాగంగానే బండి సంజయ్ ముందస్తుగా పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. సిట్టింగ్ ఎంపీగా ప్రజల్లోకి ముందుగానే చొచ్చుకుని వెళ్తే.. ప్రత్యర్థి పార్టీలు వెనకపబడిపోతాయమని ఎన్నికల నాటికి తనకు లాభిస్తుందని భావించిన సంజయ్ ఇప్పుడే కార్యరంగంలోకి దూకారని తెలుస్తోంది.

గతంలో ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టిన ప్రాంతాల్లోని ప్రజలతో మమేకం అయ్యేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నెలఖారున లోకసభ పరిధిలోని పార్టీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏడు సెగ్మెంట్ల పరిధిలోని పార్టీ క్యాడర్‌ను ముందుగానే సమాయత్తం చేసి సానుకూల ఫలితాలు రాబట్టేందుకు కదనరంగంలోకి దూకారు. ఇక ఈసారి అధిక మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు బీజేపీ నేతలు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తామని అంటున్నారు.

# ప్రమాదంలో ప్రజా ఆరోగ్యం

- కాగిన నూనె.. నాసికరమైన సరుకులు
- చిరుతిళ్ల పేరిట ప్రజారోగ్యంతో చెలగాటం
- పట్టింపులేని ఆహార భద్రత అధికారులు

**భీమదేవరపల్లి,విశాలభారతి:** పైన పటారం...లోన లోటారం... అన్నచందంగా మండలంలోని కొన్ని హోటళ్లు, బిర్యానీ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,బజ్జిల బండ్లు, ఉన్నాయి. ఇవి బయట నుంచి చూస్తే బహు ముచ్చటగా కనిపిస్తాయి.నోరూరించే ఆహార పదార్థాల పేరుతో రంగు రంగుల విషం వడ్డిస్తున్నారు. వాటిని తింటే జబ్బులను కొని తెచ్చుకున్నట్లే, విపరీతంగా కల్తీ చేస్తున్నారు. రోజుల తరబడి ఫ్రిజ్లో నిల్వ ఉంచిన, కుళ్లిన పదార్థాలకు రసాయనాలు, మసాలాలు దట్టించి వడ్డిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీని అరికట్టాల్సిన అధికారులు అటువైపు చూడటం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి.

**అంతా అపరిశుభ్రతే**

మండలంలో ఉన్న హోటళ్లు కనీసం నిబంధనలు పాటించడం లేదు. వాడిన నూనే మళ్లీ మళ్లీ వాడుతున్నారు. బజ్జీలు, మంచూరియా తయారీ కోసం వాడిన నూనె మరోసారి వాడొద్దు. అయితే ఈ వంటకం తరువాత మిగిలిపోయిన నూనెతో ఇతర పదార్థాలు తయారు చేస్తున్నారు. ఇది క్యాన్సర్ కి దారి తీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మండలంలోని హోటల్స్, రెస్టారెంట్ల తో వెలిసిన దాబాలు ఆ పరిశుభ్రంగానే ఉంటున్నాయి. ఎక్కడ కూడా నిబంధనలు పాటించడం లేదు. రోడ్ సైడ్ ఉన్న బిర్యాని హోటళ్లలో అయితే కొన్ని రోజులు నిల్వ చేసిన మాంసం, చట్నీలను వాడుతున్నట్లు విమర్శలు సైతం ఉన్నాయి.

**ఆహార భద్రత అధికారులు ఎక్కడ?**

జిల్లాకు చెందిన ఆహారభద్రత అధికారులు మండలంలో తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. మండలంలో హోటల్స్, టిఫిన్ సెంటర్లు, లెక్కకు మించి టీస్టాల్స్ నడుస్తున్నాయి. ప్రజలు వివిధ అవసరాలకు వచ్చి వెళ్తుంటారు. భోజనం కోసం హోటళ్లు, టిఫిన్ సెంటర్లను ఆశ్రయిస్తూ అనారోగ్యం పాలవుతున్నారు. సంబంధిత అధికారులు నిత్యం తనిఖీలు చేపట్టి ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.





# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బోరెల్లి సురేష్**

**సికింద్రాబాద్,విశాలభారతి:** ఈనెల18, 19న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు మాదిగ వ్యవస్థాపకులు,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. శనివారం ఓయూలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బోరెల్లి సురేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అతి సుదీర్ఘంగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కి సంఘీభావంగా ప్రతి బహుజన కులాలు మద్దతు ప్రకటించాలని మాదిగల న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత బిజెపి ప్రభుత్వంపై ఎంతైనా ఉంది అని అన్నారు.స్వయంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఎన్నికల సందర్భంలో వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతామని సంకేతాలు ఇచ్చిన సందర్భంలో మాదిగలు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టే వరకు పోరాటం చేయాలని మాదిగ సమాజానికి పిలుపునిచ్చారు. వర్గీకరణ ద్వారానే మాదిగలకు న్యాయం జరుగుతుందని ఈ న్యాయమైన డిమాండ్ కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలు సంఘీభావం తెలిపి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఏ ఉద్యమం చేయని ఎన్నో బిల్లులను ప్రవేశపెట్టిందని మూడు దశాబ్దాల ఉద్యమ చరిత్ర ఉన్న వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ఓయూ నుండి న్యూ ఢిల్లీ,జంతర్ మంతర్ కు వందలాదిగా విద్యార్థులు బయలుదేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామగల్ల సుందర్, బిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆలేటి బాలస్వామి పాల్వాయి విజయ్ మాదుగుల శివ బిఎస్ఎఫ్ ఓయు ఇంచార్జ్ కల్వకుర్తి శ్రీశైలం శ్రీకాంత్ శేఖర్ గంట్ల శాంత్ కుమార్, పాల్గొన్నారు.

# బీసీ ఐఏఎస్,ఐపీఎస్ లకు ప్రాధాన్యత గల పోస్టులు ఇవ్వాలి

**జాజుల లింగం గౌడ్**



**సికింద్రాబాద్, విశాలభారతి:** బలహీనవర్గాలకు చెందిన ఐఏఎస్ లకు ప్రాధాన్యత గల పోస్టుల్లో అవకాశం కల్పించాలని అంతేకాకుండా ముఖ్యమంత్రి కార్యాలయంలో బీసీ ఐఏఎస్ నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వము బిసి ఐఏఎస్ లకు వారి సామర్థ్యానికి తగ్గట్టు పోస్ట్ ఇవ్వకుండా కేవలం కొన్ని వర్గాల వారికి కీలకమైన పోస్టుల్లో నియమించారని, అంతే గాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులను సైతం ప్రాధాన్యత గల పోస్టుల్లో మరియు ముఖ్యమంత్రి పేచీలో అధికారులుగా నియమించి తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీసీ ఐఏఎస్ లను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవమానించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బలహీన వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అనుకుంటే గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో తీవ్ర అన్యాయమే జరిగిందని అన్నారు.ఈరోజు కొత్తగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ ఐఏఎస్ లకు ప్రాధాన్యత గల పోస్ట్ లతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక బీసీ ఐఏఎస్ నియమించాలని ఈ సందర్భంగా మేము ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

# శాసనమండలిలో గోరటి వెంకన్న సంచలన వ్యాఖ్యలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ గోరటి వెంకన్న శాసనమండలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతు బంధు భూ స్వాములకు ఇవ్వడం కరెక్ట్ కాదన్నారు. 50, 200 ఎకరాలున్న వారికి కూడా రైతు బంధు వస్తుందన్న వెంకన్న .. కాంగ్రెస్ ప్రభుత్వమైనా 10 ఎకరాల లోపు ఉన్నవారికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. వందల ఎకరాలు ఉన్న వాళ్లకు హీరోలకు, హీరోయిన్లకు, ఐఏఎస్ లకు, ఐపీఎస్ లకు రైతు బంధు వద్దని అప్పుడు చెప్పాను.. ఇప్పుడు చెపుతున్నా అని అన్నారు. గత ప్రభుత్వం ప్రొఫెసర్లను , మేధావులను , ఐఏఎస్ లను అరెస్ట్ చేసిందన్నారు. హరగోపాల్ లాంటి వారి మీద కూడా ఉపా కేసు పెట్టడం తప్పు అని చెప్పారు. అంతేకాకుండా గత ప్రభుత్వం కుల సంఘాలకు భవనలంటూ కులతత్వాన్ని ప్రోత్సహించిందని గోరటి వెంకన్న ఆరోపించారు. కేసీఆర్ లాంటి తత్వవేత్తకు ఎవరి ఇలాంటి సలహాలు ఇచ్చారో తెలియదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్రతిష్ట పాలుకావడానికి అధికారులే కారణమని ఆరోపించారు. అధికారులు ఇష్టారీతిగా వ్యవహరించారని చెప్పారు. ప్రస్తుతం గోరటి వెంకన్న చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి.

# అక్రమ ఇసుక ఫిల్టర్లపై చర్యలు తీసుకోవాలి

**షాద్‌నగర్,విశాలభారతి:** గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా ఇసుక ఫిల్టర్ లను ఏర్పాటు చేసి కృత్రిమ ఇసుకను తయారీ చేస్తూ వాగులను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని చౌల్లపల్లి గ్రామస్తులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.వాగు పరివాహాక ప్రాంతాలు ధ్వంసం చేయడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.ఫిల్టర్లు ధ్వంసం చేసిన కొన్ని రోజులు బంద్ చేస్తున్న నిర్వాహకులు మళ్ళీ ఏర్పాటు చేసుకొని తయారు చేస్తున్నారని అధికారులు శాశ్వత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బాబర్,యాదగిరి,ఖాజా,శ్రీశైలం,సిద్ధు,శేఖర్ తదితరులు ఉన్నారు.



# అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న షాద్ నగర్

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**విశాలభారతి,కొత్తూరు:** నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగుడ గ్రామంలో తుమ్మల నరసింహ యాదవ్ స్వగృహంలో శనివారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ పాల్గొన్నారు. అనంతరం చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని తుమ్మల నరసింహ యాదవ్ కుటుంబ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఏటా వేసుకునే అయ్యప్ప,మాలలు ధరించి నిష్టగా 41 రోజులు దైవాన్ని కొలుస్తారు. తెలుగు రాష్ట్రాలలో ఎంతో పేరు గాంచిన అయ్యప్ప స్వామి మాలను భక్తులు ఎక్కువగా ఆదరిస్తారు. 41 రోజులు నిష్టగా దీక్ష చేసి, ఇరుముదులు కట్టుకొని శబరి మలైకి వెళ్లి స్వామిని దర్శనం చేసుకొని వస్తారన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్, ఎంపిటీసీ కుమారస్వామి, గడ్డల యాదగిరి, దేపల్లి మల్లేష్ గౌడ్ తుమ్మల నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని 70 శాతం కుటుంబాలు తినడం లేదు

**- మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. మండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పౌరసరఫరాల శాఖపై ఉత్తమ్ స్పందించారు. గత ప్రభుత్వం చర్యలతో పౌరసరఫరాలశాఖ 56 వేలకోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. దానికి సంవత్సర వడ్డీ రూ.30 వేల కోట్లు ఉందని తెలిపారు. సివిల్ కార్పొరేషన్ అప్పులు ప్రస్తుతం రూ.11వేల కోట్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారుడికి కేంద్రప్రభుత్వం 5 కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం కిలో చొప్పన ఇస్తోందన్నారు. బియ్యం నాణ్యత లేకపోవడంతో 70 నుంచి 75 శాతం కుటుంబాలు ఆ బియ్యం తినడం లేదని తెలిపారు. ప్రభుత్వం కిలోకి రూ.39 ఖర్చు చేసి ప్రజలకు అందిస్తున్నా నాణ్యత లేకపోవడం వల్ల వారు తినడం లేదన్నారు. అధిక శాతం బియ్యం నిల్వలు రీసైక్లింగ్ ద్వారా దారిమళ్లుతున్నాయని శాసన మండలిలో చెప్పారు. ఆ విధానాన్ని మార్చేందుకు సభ్యులు సలహాలు ఇవ్వాలని ఉత్తమ్‌కుమార్ రెడ్డి సూచించారు.

# గవర్నర్ ప్రసంగాన్ని అవమానించడం సిగ్గుచేటు

**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి,విశాలభారతి:** గవర్నర్ ప్రసంగం అంతా అసత్యాలేనని, తప్పుడు ప్రసంగమని ఓ సభ్యుడిగా సిగ్గుపడుతున్నానని బిఆర్ఎస్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించడం రాష్ట్ర గవర్నర్ ను అవమానించడమేనని కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలను గౌరవించడం మన సంస్కృతియని, ప్రతి మనిషి తన స్థాయిని మరిచి మాట్లాడితే సమాజం హర్షించదన్నారు. అసెంబ్లీలో గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన గురించి మాట్లాడమంటే గత కాంగ్రెస్ ప్రభుత్వాల గురించి ప్రస్తావించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు..? పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం గురించి మాట్లాడమంటే బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. అసెంబ్లీ సమావేశాలను సజావుగా సాగనీయకుండా, అడుగడుగునా అడ్డుకోవడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన గురించి మాట్లాడమంటే తమ అవినీతి ఎక్కడ బయటపడుతుందొనని బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ సమావేశాలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే అప్పుల కుప్పగా తయారు చేశారని ఆరోపించారు. ఐదున్నర లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రం కూరుకుపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదని వ్యాఖ్యానించడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్నామని, మరో వంద రోజుల్లో పూర్తిస్థాయిలో మిగిలిన హామీలను అమలు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, నిరుపేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



# ప్రభుత్వ ఆదాయంపై గండి

- ఎవరికోసం కూల్చివేతలు.
- కలెక్టర్ ఆర్డర్ అంటున్న రెవెన్యూ సిబ్బంది.
- అధికారులను అడ్డుకున్న వివిధ పార్టీల నాయకులు

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ లో సంవత్సరం క్రితం వీధి వ్యాపారుల కోసం ప్రభుత్వ స్థలం లో స్ట్రీట్ వెండర్స్ ఏర్పాటుచేసారు... ఆ వ్యాపారుల సముదయాన్ని ఇప్పటికి ప్రారంభించలేదు..కానీ ఇప్పుడు అది హెచ్ ఎం డి ఏ వాళ్ళది.. వ్యాపార సముదాయం వెనక ఉన్న స్థలం హెచ్ ఎం డి ఏ వాళ్ళు వేలం పాటలో అమ్మేసారు, అ స్థలం ముందు ఉన్న వ్యాపార సముదాయం కూల్చాలని కాలెక్టర్ ఆర్డర్ అంటూ రెవిన్యూ సిబ్బంది నిర్మాణాన్ని కూల్చాడానికి స్థలానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు పార్టీలకు అతీతంగా చేరుకొని కూల్చాడాన్ని అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టటం పై సర్వత్ర వ్యతిరేకం తో ఏకాదటిగా కూల్చివేతాను అడ్డుకున్నారు.. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది... సమయామిస్తే కలెక్టర్ కు తమ గోడు విన్నావించు కుంటామని అధికారులను పంపివేశారు. అప్పుడే అక్కడకు చేరుకున్న హెచ్ ఎం డి ఏ స్థలాన్ని కొన్న వ్యక్తి ని అందరూ నీలాదీయగా తనకు సంభందం లేదని, తన స్థలానికి వేరే మార్గం చూపించారాని, కూల్చివేత తనకు సంభందం లేదని తెలియజేసారు. ఇప్పటికైనా కలెక్టర్, అధికారులు ఈ సముదయాన్ని వీధి వ్యాపారులకు అందజేసి కూల్చివేతలు ఆపాలని పలువురు కోరుతున్నారు.



# ఆ పదాలను రికార్డుల నుంచి తొలగించాలి

- నిరంకుశ, నిర్బంధ ప్రభుత్వంగా దూషించారు
- గవర్నర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కవిత

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి శాసనమండలి ఆమోదం తెలిపింది. గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పలు సవరణలు ప్రతిపాదించారు. తొలి రోజు కావడంతో సవరణలు వెనక్కి తీసుకునేందుకు ఆమె అంగీకరించారు. మండలి సమావేశం ముగిసిన తర్వాత కవిత మీడియాతో మాట్లాడుతూ.. ఉభయ సభల్లో గవర్నర్ ప్రసంగంపై ప్రజలు చాలా బాధపడ్డారని తెలిపారు. 'రెండు సార్లు ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే ఏర్పడిన ప్రభుత్వంపై గవర్నర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిరంకుశ, నిర్బంధ ప్రభుత్వంగా దూషించారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. ఆ పదాలను రికార్డుల నుంచి తొలగించాలని కోరాం. ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం. మండలిలో భారాసకు మెజారిటీ ఉంది. ప్రభుత్వానికి సహకరించాలన్న ఉద్దేశంతో ప్రజలకు ఓ సందేశం ఇవ్వాలనుకున్నాం. అందుకే మేం ప్రతిపాదించిన సవరణలు వెనక్కి తీసుకున్నాం. ఆ స్ఫూర్తిని ప్రభుత్వం కొనసాగించాలి. రాష్ట్ర ప్రగతిపై రోడ్ మ్యాప్ ప్రజలకు వివరించాలి. నష్టం జరిగే చర్యలు అడ్డుకుంటాం.. పోరాటాలు చేస్తాం' అని కవిత వెల్లడించారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**చిట్యాల,విశాలభారతి :** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి సిరిపంగి చంద్రయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన కన్నెబోయిన నాగరాజు సోదరుడి వివాహానికి హాజరయ్యారు. అనంతరం రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి బైకాని స్వామి కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే వెంట చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ తదితరులు ఉన్నారు.




"నిర్మాణ రంగంలో అనుభవానికి ఆశయం తోడైతేనే విజయాలు సొంతం అవుతాయి. మారుతున్న నగరానికి అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలంటే అంతకు మించిన ఆలోచనలు అవసరం. ఆ ఆలోచనలను కార్య రూపంలోకి తీసుకువచ్చే సామర్థ్యం, నలుగురిని నడిపించే నాయకత్వంలోనే సొంతింటి కలలను సాకారం అవుతాయి. ప్రారంభించిన అనతి కాలంలోనే ఆకాశం ఎత్తుకు చేర్చడంలో దృఢమైన పునాది లాంటి వ్యక్తిత్వంతో సాధ్యం. అవే ఏ సంస్థనైనా ఉన్నత ఆశయంతో సరికొత్త ప్రాజెక్టులను చేపట్టే దిశగా అడుగులు వేసేలా చేస్తాయి. అలా విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ కేంద్రంగా రియల్ వ్యాపారాన్ని విస్తరిస్తూ, నిర్మాణరంగంలో వాసవి గ్రూప్ సత్తా చాటుతోంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు, లక్ష్యాలను సునాయాసంగా ఛేదిస్తూ వాసవి గ్రూప్‌ను అగ్రగామిగా నిలుస్తుందంటే... బలమైన నాయకత్వంతో నడిపించడంలో చైర్మన్ యెర్రం విజయ్ కుమార్ ప్రస్థానం ఎంతో ప్రత్యేకం.



# దశాబ్ధ కాలంగా విజయప్రస్థానం

## భారీ ప్రాజెక్టులకు చిరునామాగా వాసవి గ్రూప్.. యెర్రం విజయ్ కుమార్ సారథ్యంలో రియల్ ఎస్టేట్‌లో దూకుడు







### సక్సెస్ ఫుల్ వ్యాపారిలో...సాటిలేని మానవతావాది

నిర్మాణ రంగంతోపాటు సేవా రంగంలోనూ సాటిలేని మానవతవాదిగా యెర్రం విజయ్ కుమార్ నిలిచారు. తండ్రి యెర్రం శంకరయ్య ఆశయం మేరకు 2021 వాసవి గ్రూప్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఏర్పాటు చేసి, అనాథ పిల్లలు, ప్రభుత్వ పాఠశాలలకు తనవంతు సాయం అందిస్తున్నారు. అదేవిధంగా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేలా స్వచ్ఛంద సంస్థ ద్వారా కృషి చేస్తున్నారు. ఏటా నిర్వహించే విజయ్ కుమార్ జన్మదిన వేడుకలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తారు. ఇలా ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులకు వాసవి ఫౌండేషన్ అండగా నిలుస్తోంది. తేజోమయ, సమధ, అస్థ వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు తోడుగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు ఎన్నో పాఠశాలలు, మరెంతో మంది పేద విద్యార్థులకు వైద్య సేవలను వాసవి ఫౌండేషన్ ద్వారా చేపట్టి తనలోని మానవతను చాటుతూనే ఉన్నారు. పుట్టినరోజు వేడుకలో భాగంగా ఏటా నిర్వహించినట్లుగానే తాజాగా జెడ్పీహెచ్ఎస్ మచ్చాబొల్లారంలో వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్య నిపుణులతో చెవి, ముక్కు, గొంతు వైద్యులు, నేత్ర వైద్యులు, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్య, డాక్టర్ యజ్ఞాన్ ల కంటి పరీక్షలు, కంటి ఆరోగ్య పరిశీలన, దంత పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యల పరిష్కారం వంటి సేవలందించి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంలో విజయ్ కుమార్ తోడ్పాటునందించారు.

**విశాలభారతి, హైదరాబాద్ :**

హైదరాబాద్ కేంద్రంగా అప్పుడప్పుడే రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటున్న సమయంలో అడుగులు పెట్టిన యెర్రం విజయ్ కుమార్... ఈ రంగంలో అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారంలో దూసుకుపోతున్నారు. రెండున్నర దశాబ్దాల కాలంగా నిర్మాణాలతో నాణ్యమైన ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా చేపట్టాలనే లక్ష్యంతో... సామాన్యుడి సొంతింటి కలలను వాసవి ద్వారా సాకారం చేస్తున్నారు. అలా ఓపెన్ ప్లాట్ల నుంచి మొదలైన విజయ్ ప్రస్థానం ఆకాశాన్ని తాకేంత ఎత్తులో ఉండే ప్రాజెక్టులను చేపట్టే స్థాయికి ఆయన కృషితోనే సాధ్యమైంది. అనుకున్న సమయానికి ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు, నమ్మకమనే పునాదులపై మోసాలకు తావు లేకుండా వినియోగదారులకు సొంతిళ్లను అందిస్తున్నారు. వీటికి తోడు మారుతున్న జీవన శైలికి అనుగుణంగా ఆధునిక వసతులు, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రాజెక్టును తీర్చిదిద్దాలంటే అనుభవానికి ఆశయాన్ని కలిగి వాసవి గ్రూప్ విజయతీరాలకు చేర్చడానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటారు విజయ్ కుమార్. జంట నగరాల్లో 50కి పైగా ప్రాజెక్టులను చేపట్టడంతోపాటు ఇంటి నిర్మాణాలే కాకుండా రిటైల్ షాపింగ్ మాల్స్‌ను మార్కెట్‌లోకి తీసుకు వచ్చారు. 40కిపైగా రెసిడెన్షియల్ ప్రాజెక్టులు, ఆరు కమర్షియల్ ప్రాజెక్టులతో దాదాపు 10మిలియన్ల చదరపు అడుగుల స్థలాన్ని నిర్మించడం వెనుక ఆయన నిర్దేశించుకున్న లక్ష్యంతోనే సాధ్యమైంది. ఆనాటి నుంచి ఓపెన్ ప్లాట్ల నుంచి హైరైజ్ బిల్డింగ్‌ల వరకు అన్ని విభాగాలలో ప్రాజెక్టులను చేపడుతూ వాసవి గ్రూప్ విజయ్ కుమార్ సారథ్యంలో దూసుకుపోతుంది. ఏడాది కాలంలోనే ఒకేసారి నాలుగు హైరైజ్ ప్రాజెక్టులను మార్కెట్లోకి తీసుకు వచ్చేలా కంపెనీని అభివృద్ధి చేశారు. ముఖ్యంగా అఫ్డబుల్ ధరల్లో సొంతింటి కలను అందించడమే లక్ష్యంగా వ్యాపారాన్ని విస్తరిస్తూ వాసవి గ్రూప్ సీఎండీ ఎర్రం విజయ్ కుమార్ సత్తా చాటుతున్నారు.

**నిర్మాణ రంగంలో అందె వేసిన చేయి...**

సిటీలో సొంతింటి నిర్మాణంపై చిరుద్యోగులు, మధ్య తరగతి వర్గాల్లో విపరీతంగా ఉంది. ఆయా సెగ్మెంట్లకు వీలుగా ఉండేలా ప్రాజెక్టులకు విజయ్ కుమార్ అత్యంత ప్రాధాన్యతనిస్తారు. అలా ప్రణాళిక చేసినదే బాచుపల్లి ఏరియాల్లో భారీ ప్రాజెక్టుకు ప్లాన్ చేస్తోంది. 70శాతానికిపైగా ఉండే మిడిల్ క్లాస్ సెగ్మెంట్ కనీసం రూ. 50లక్షలతో మొదలయ్యే హైరైజ్ ప్రాజెక్టును మార్కెట్ లోకి తీసుకువచ్చారు. అదే సమయంలో మారుతున్న హైదరాబాద్ శైలికి అనుగుణంగా హైరైజ్ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. ఈ క్రమంలో నగరానికి నలువైపులా ఏడాది కాలంలోనే ఉప్పల్, ఎల్బీ నగర్ కేంద్రంగా రెండు హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీలను వాసవి క్రౌన్ ఈస్ట్, వాసవి ఆనంద నిలయంతోపాటు నార్సింగిలో వాసవి అట్లాంటిస్(45 ఫ్లోర్లు), బాచుపల్లిలో వాసవి అర్బన్, నానక్ రాంగూడలో 44 అంతస్తుల వాసవి ఒలంపస్ వంటి ప్రాజెక్టులకు వరల్డ్ క్లాస్ ఫెసిలిటీలతో కస్టమర్ల ముందుకు తీసుకువస్తూ నిర్మాణరంగంలో ఆయనది అందె వేసిన చేయిలా మారిపోయారు.

**కొనసాగుతున్న విజయ ప్రస్థానం...**

వ్యాపారంలో నిలదొక్కుకున్న అనతి కాలంలో ల్యాండ్ మార్క్ తరహా ప్రాజెక్టులను చేపడుతూ విజయ ప్రస్థానం కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో విపరీతమైన డిమాండ్ ఉన్న హైరైజ్ ప్రాజెక్టులను ఒకేసారి నాలుగింటిని ప్రారంభించి తమకెవరూ పోటీ రాలేరని నిరూపించారు. అలా చేపట్టిన హైరైజ్ ప్రాజెక్టు దక్షిణాదిలోనే అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీగా ఎల్బీ నగర్‌లోని వాసవి అర్బన్ పేరుతో వాసవి గ్రూప్‌ను నిలిపారు. వచ్చే ఐదేళ్లలోనే 10లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రాజెక్టులను చేపట్టడమే లక్ష్యంగా ప్రణాళికలను విజయవంతంగా అమలు చేస్తున్నారు.















విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
4
ఆదివారం,
17.12. 2023
హైదరాబాద్



## నెరేడుచర్ల మున్సిపాల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మాణం

**సూర్యాపేట, విశాలభారతి:** నెరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ చందమల్ల జయబాబు పై అదే మున్సిపాలిటీకి చెందిన పది మంది కౌన్సిలర్లు చైర్మన్ పై అవిశ్వాస తీర్మాన ప్రతిని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ కు కలిసి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అట్టి అవిశ్వాస ప్రతిని పరిశీలన చేసి తదుపరి సంబంధిత మున్సిపల్ కమిషనర్ కి పంపిస్తూ కౌన్సిలర్ల సంతకాలు పరిశీలన అనంతరం మున్సిపల్ చట్టం లోని నిబంధనల మేరకు తదుపరి చర్యలకై హుజూర్ నగర్ నియోజక రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. తీర్మాన ప్రతిని కౌన్సిలర్లు కె. వెంకట్ రెడ్డి, బి. జితేందర్ రెడ్డి, బి. ప్రకాష్, ఆర్. నాగయ్య, వి. నాగమణి, ఎన్. సుగుణ, ఏ.సరిత, కె. సరిత, కె. సులోచన, బి. లలిత అందచేసిన వారిలో ఉన్నారు.

# బిజెపి ప్రజలకు అండగా ఉంటుంది

**పినపాక నియోజకవర్గం బిజెపి నాయకులు పోడియం బాలరాజు**



**మణుగూరు, విశాల భారతి :** ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ ఆపద ఎదురైన మీ తమ్ముడిగా, మీ అన్నగా ఎల్లప్పుడూ మీకు తోడుంటానని పినపాక నియోజకవర్గం నాయకులు పోడియం బాలరాజు అన్నారు.

మణుగూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశంలో పినపాక నియోజకవర్గం నాయకులు పోడియం బాలరాజు మాట్లాడారు ముగిసిన సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి శుభాకాంక్షలు తెలియజేసారు. పినపాక నియోజకవర్గం లో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ ఆపద ఎదురైన మీ అన్నగా, మీ తమ్ముడిగా, మీ కొడుకుగా, మీ స్నేహితుడిగా, మీ తరఫున మీకు అండగా నిలబడతానని నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి లేదా మా పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి మా వంతుగా మీకు బాసటగా నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వము నుండి అందవలసిన ఏ ఫలాలైనా పేదలకు అందకపోతే మా ద్వారా మీ సమస్యలు పరిష్కరిస్తామని అదేవిధంగా 2014 నుండి 2023 వరకు నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం అవడంపై ముఖ్యంగా మణుగూరు పట్టణంలోని ప్రభుత్వ భూములు అమాయక గిరిజన భూములను అపహరించిన వారి వివరాలు సేకరించి భూములను అపరిపాహరించిన వారికి శిక్ష పడే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. భూములు నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారికి తగు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికి ప్రతిక్షణం నియోజకవర్గ ప్రజల బాగోగులు చూడడానికే మా భారతీయ జనతా పార్టీ నాయకులు మేమందరం మీకోసమే ఉన్నామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు, మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, లీగల్ సెల్ కామసాని మధుసూదన్, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తిని సాంబశివరావు, కట్ట నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి
- నకిరేకల్ లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**నకిరేకల్, విశాలభారతి:** కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని అందరికీ అండగా ఉంటానని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బీ.ఆర్.ఎస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమిష్టిగా ఉండి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి ప్రజలను జాగృతం చేయాలని కోరారు, కార్యకర్తలు ఎవరు మనోధైర్యం కోల్పోవద్దు అందరూ ధైర్యంగా ఉండాలని కోరారు. తాను ఎప్పటిలాగానే ఎల్లప్పుడూ కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు ప్రజలకు అందుబాటు లోనే ఉంటానని ఏ సమస్య వచ్చినా ఎప్పటిలాగానే తనకు సంప్రదించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జడ్పిటిసి మాద ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# దివీస్ సేవలు అభినందనీయం

**దివీస్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్, పాదరక్షల పంపిణీ**

**చిట్యాల, విశాలభారతి:** దివిస్ లేబోరేటరీస్ లిమిటెడ్ వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని గుండ్రాంపల్లి సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్లో దివిస్ లేబోరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ 3లక్షల రూపాయల విలువ గల స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలను గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివీస్ లేబోరేటరీస్ వారు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని అనేక సంక్షేమ కార్యక్రమాలతో విద్యార్థుల అభివృద్ధి గ్రామాల అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి యొక్క సహకారాలు విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో తోడ్పాటుని అందిస్తాయన్నారు. అనంతరం ధివీస్ సిఎస్ఆర్ ఇంఛార్జి వల్లూరి వెంకటరాజు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కోసం, పేద ప్రజల శ్రేయస్సు కోసం సహాయ సహకారాలు అందించడానికి దివిస్ లేబోరేటరీస్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ లు నరసింహ మధుసూదన్, ఉపాధ్యాయులు ధివిస్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితా రూపకల్పనపై శిక్షణ

**బి ఎల్ఓల పాత్ర కీలకం**
**అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో ఓటర్ జాబితా రూపకల్పన పకడ్బందీగా ఉండాలని బి.ఎల్.ఓ ల పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఓటరు జాబితా రూపకల్పనకు చేపట్టవలసిన బి.ఎల్.ఓ లు చేపట్ట వలసిన విధివిధానాలపై ఏ ఎల్ ఎంటి లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఓటర్ లిస్ట్ నవీకరణ చేయుటకు నియోజక వర్గ స్థాయిలో ఇక్కడ శిక్షణ పొందిన ఏ ఎల్ ఎంటి బి.ఎల్.ఓ లకు ప్రత్యేక అందించాలని సూచించారు. వికలాంగులు, 80 సంవత్సరాల వృద్ధులు అలాగే యువత ఓటింగ్ శాతం పెరిగేలా బి.ఎల్.ఓ లు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ఓటర్ జాబితాలో సర్వీస్ ఓటర్ల వివరాలు ఉండాలని ఎన్నికల సంఘం బి.ఎల్.ఓ ల వ్యవస్థను ప్రారభించిందని తెలిపారు. ఒక కుటుంబ ఓటర్ల వివరాలు ఒకే బూత్ లో ఉండేలా చూడాలని అలాగే మార్పులు, చేర్పుల వివరాలను నిశితంగా పరిశీలన చేయాలని, ఇంటింటి సర్వేలో భాగంగా ఓటర్ ఇంటి పేరు, సెల్ నెంబర్లు, ఇంటి అడ్రెస్ తప్పక పొందుపర్చాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎంటి రమేష్, డిఎల్ ఎంటి లు తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న చావా శివరామకృష్ణ

**పాలేరు, విశాల భారతి:** హైదరాబాద్ తెల్లాపూర్ లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి లక్ష్మి, దంపతుల కుమారుడు లోహిత్ రెడ్డి, వివాహ నిశ్చితార్థానికి కుటుంబ సమేతంగా హాజరైన పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ హాజరయ్యారు.

## పేరూరులో క్రీడా కిట్లు పంపిణీ



వాజేడు, విశాల భారతి: మండలం కేంద్రంలోని పేరూరు గ్రామపంచాయతీ సంబంధించి క్రీడాకారులకు వివిధ రకాల క్రీడా కిట్లను స్పోర్ట్స్ కు సంబంధించిన క్రికెట్ వాలిబాల్ డ్రెస్ ను పంచాయతీ కార్యదర్శి రమేష్ , ఎంపీటీసీ గుడివాడ శేఖర్, వార్డ్ నెంబర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులకు వేల సంఖ్యలో ఉద్యోగాలు

**అందరిని అలరించిన వికాస్ ఫార్మసీ విద్యార్థుల వెల్ కం పార్టీ**

**సూర్యాపేట, విశాలభారతి:** బీఫార్మసీ, ఫార్మాడీ పూర్తి చేసిన విద్యార్థులందరికీ వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నట్లు సిసి ట్రాన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, సీఎన్ కె బయోకేర్ కంపెనీల సీఈఓ జె. కృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. తాను ఈ కళాశాలలో మొదటి బ్యాచ్ 2004 సంవత్సరంలో విద్యార్థినని, గత 20 ఏళ్లలో వికాస్ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది అన్నారు. తమ బ్యాచ్ తమ జూనియర్ బ్యాచ్ విద్యార్థులు ఎంతోమంది అమెరికా, యూకే దేశాల్లో స్థిరపడ్డారని పరిశోధనలో ముందంజలో ఉన్నారని తెలిపారు. వికాస్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఎంతోమంది కంపెనీలు స్థాపించి వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఫార్మసీ కళాశాలల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె. రామదాస్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వికాస్ ఫార్మసీ కళాశాల పరిశోధనా రంగంలో అగ్రస్థాయికి చేరిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఆడెపు రమేష్ మాట్లాడుతూ గత సంవత్సరం తమ కళాశాలకు నాక్ గ్రేడ్ లభించిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహ సహకారాలు ఎలా ఉండాలో విశ్లేషించారు. డాక్టర్ నీలమ్మ మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. విసి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరాయ్ మాట్లాడుతూ విద్యార్థుల సైకా లాజి గురించి వివరించారు. కార్యక్రమంలో బిఫార్మసీ, ఫార్మా డి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.



## ఘనంగా గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నూతనకల్ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ ,ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బద్దం ప్రశాంత్ బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్ కుమార్, లింగారెడ్డి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సయ్య మృతి బాధాకరం

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి**



**మునగాల, విశాల భారతి:**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరంశెట్టి నర్సయ్య మృతి బాధాకరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరంశెట్టి నర్సయ్య దశదిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి పాల్గొని నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి గొప్ప వ్యక్తి నర్సయ్య అని కొనియాడారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యలక నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వహిద్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ పనులు పరిశీలన



**పినపాక, విశాల భారతి :** మండల పరిధిలోని ఉప్పాక, తొగ్గుడెం, సీతారాంపురం గ్రామపంచాయతీలలో నర్సరీ పనులను మండల ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని పంచాయతీ కార్యదర్శులను, ఫీల్డ్ అసిస్టెంట్లను అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటడం , నర్సరీని మార్చడం గ్రేడింగ్ చేయడం కోసం కొత్త పని స్థలాన్ని గుర్తించాలని, గుర్తించిన స్థలాల్లో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. నర్సరీలలో ఇళ్లలో పెంచే మొక్కలతో పాటు, రోడ్లకు ఇరువైపులా నాటేందుకు ఉపయోగపడే మొక్కలు నాటాలని తెలియజేశారు. బ్యాగ్ గ్రేడింగ్ పనులు సైతం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు ఆది నారాయణ,అరుణ శ్రీ, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన సెంట్రల్ బృందం ఆకస్మిఖ తనిఖీ



**బూర్గంపాడు, విశాల భారతి :** మండలంలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో గల పల్లె దవాఖాన సెంటర్ డాక్టర్స్ సెంట్రల్ బృందం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూర్గంపాడు మండలంలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం సెంటర్ నుండి ఎటువంటి సేవలు రోగులకు అందుతున్నాయో సెంట్రల్ డాక్టర్స్ శర్మ, రంజిత బరువా అడిగి తెలుసుకున్నారు.

వారు సేకరించిన వివరాలను పూర్తిస్థాయిలో నివేదికలను ప్రభుత్వానికి అందజేయనున్నట్లుగా సెంట్రల్ బృందం తెలియజేశారు. అక్కడ రికార్డులను పరిశీలించామని ఆ నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. పల్లె దవాఖానలో రోగులకు అందిస్తున్న సేవలను సెంట్రల్ డాక్టర్స్ బృందానికి స్థానిక సిబ్బంది తెలియజేశారు. సెంట్రల్ డాక్టర్స్ బృందం పల్లె దవాఖానా కి రావడంతో ఇంకా మెరుగైన సేవలు ఈ దవాఖాన ద్వారా అందుతాయని గ్రామస్తులు ఆశిస్తున్నారని తెలిపారు.



## ఎన్నికలతో నాయకత్వ లక్షణాలు మెరుగవుతాయి

**కృష్ణవేణి పాఠశాలలో ఎలక్షన్స్**

**చిట్యాల, విశాలభారతి:** పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు క్లాస్ లీడర్, స్కూల్ లీడర్ ల ఎంపికలో భాగంగా విద్యార్థుల కి ఎన్నికలు నిర్వహించారు. క్లాస్ లీడర్ పదవి కోసం ప్రతి తరగతి నుండి ముగ్గురు చొప్పున పోటీలో నిలిచారు. స్కూల్ లీడర్ పదవి కోసం ముగ్గురు పోటీలో నిలిచారు. ఈ సందర్భంగా పోటీలో నిలిచిన అభ్యర్థులు, విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నిక విధానం పిల్లలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఎన్నికలు ఉపయోగపడతాయని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కె.శ్రీదర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పనిని రికార్డులో నమోదు చేయాలి

**డిఎల్పిఓ పవన్**



**పినపాక, విశాల భారతి :** గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిని రికార్డ్ లో నమోదు చేయాలని డిఎల్పిఓ పవన్ పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. శనివారం పినపాక మండలంలో ఉప్పాక, ఎల్చిరెడ్డిపల్లి,సీతంపేట, పినపాక, తోగూడెం గ్రామ పంచాయతీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలలో పలు రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా తమ బాధ్యతలు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. గ్రామాలలో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై ప్రతి రికార్డును నమోదు చేయాలన్నారు. గ్రామ సభల్లో చేసిన తీర్మానాలు సైతం రికార్డు రూపంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నారికేల పడిపూజ మహోత్సవం



**తొర్రూర్ ,విశాల భారతి:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సోమరాజశేఖర్ తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గారి 18 వ శబరి యాత్ర సందర్భంగా నారికేల పడిపూజ మహోత్సవాన్ని తొర్రూర్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి పాలకుర్తి అసెంబ్లీ సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరవుతారు ఆదివారం ఉదయం ఐదు గంటలకు గణపతి హోమం తో ప్రారంభం 9 గంటలకు పడిపూజ కార్యక్రమంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి అభిషేకాలు మహా ఘనంగా నిర్వహించనున్న గురుస్వాములు మాజేటి నరసింహారావు మూర్తి రేణిగుంట్ల శివశర్మ మరియు గురు స్వాములు మాలాధారణ స్వాములు పాల్గొంటారు. ఈ యొక్క పడిపూజ మహోత్సవానికి ఇదే ఆహ్వానంగా మన్నించి పూజకు హాజరై శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి పూజా అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగును ఇదే ఆహ్వానంగా మన్నించి సకాలంలో కుటుంబ సపరివార సమేతంగా హాజరు కావాలని కోరారు.

# ఘనంగా మహా మండల పూజ

- శ్రీనివాసుడికి సహస్ర కలశాభిషేకం
- జన సంద్రమైన వేంకటేశ్వర స్వామి స్వామి దేవస్థానం
- గోవింద నామ స్మరణతో పులకించిన భక్తుజనం



సూర్యాపేట, విశాలభారతి: జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రోజున గోవింద మాల భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామికి మహామండల పూజ సహస్ర కలశాభిషేకం ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు ప్రత్యక్షంగా సహస్ర కళాశాభిషేకాన్ని నిర్వహించారు. వేయి కలశాలతో అనేక నదీ జలాలతో సముద్ర జలాలతో సుగంధ ద్రవ్యాలతో పంచామృతాలతో పండ్ల రసాలతో కొబ్బరి జనాలతో వేద మంత్రాల మధ్య మంగళ వాయిద్యాలతో గోవింద నామ స్మరణలతో సహస్రనామ స్మరణలతో ఘనంగా మహా మండల పూజ ముగిసింది. శ్రీ అహోబిల జీయర్ స్వామి వారు మాట్లాడుతూ భక్తవత్సలుడైన శ్రీమన్నారాయణ స్వామి అనుగ్రహం పొందడానికి భానుపురి పట్టణ భక్తులు గోవింద మాల దీక్ష ధారణ చేయడం మాత్రమే కాకుండా ఉత్తమోత్తమమైన సహస్ర కలశ అభిషేకం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రతి ఒక్కరూ రామాయణం చదవాలని తద్వారా ఉన్నత జీవితాన్ని పొందగలుగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో పాంచరాత్ర ఆగమ పండితులు, ఎన్ సి.రఘు దత్తు ఆచార్యులు, నల్లాన్ చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యులు, వంశీకృష్ణమాచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, గోవిందమాల భక్తులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా అయోధ్య అక్షతల కలశాల

**సూర్యాపేట, విశాలభారతి:** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య రామ్ లల్లా మందిర ప్రాణ ప్రతిష్ఠ అక్షతల కలశాల శోభాయాత్ర శనివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నేత్ర పర్వంగా సాగింది. స్థానిక బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరానికి అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షతల కలశాలను పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించిన రథం మీద సూర్యాపేట పుర వీధుల్లో శోభాయాత్ర చేశారు. వందలాది మంది హిందూ బంధువుల 'జై శ్రీరామ్, జై హనుమాన్' జయ జయ ధ్వానాల మధ్య, మేళ తాళాలతో, మహిళా భక్తుల కోలాటం ఆటలతో ఆద్యంతం కోలాహలంగా సాగిన శోభాయాత్ర పూల సెంటర్, ప్రెస్ బజార్, వాణిజ్య భవన్, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా భగవద్గీతా మందిరానికి సూర్యాపేట జిల్లాలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేసేందుకు చేరుకున్నాయి. జనవరి 22వ తేదీన అయోధ్య శ్రీరామ ఆలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరిగే సమయానికి సాక్షాత్తు అయోధ్య శ్రీరామ పూజిత అక్షతలు యావత్ భారత్ దేశంలో 25 కోట్ల కుటుంబాలకు చేరేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ శోభాయాత్రలో జిల్లా సంయోజకులు పర్వతం శ్రీధర్ కుమార్, రాచర్ల వెంకటేశ్వర రావు, అర్చకులు శింగరాచార్యులు, కన్నెబోయిన వెంకట్, మహేశ్వరం రవిచంద్ర, పసునూరి దినేష్ బాబు, నాగవెల్లి బ్రహ్మయ్య, చింత వెంకన్న, నాగవెల్లి ప్రభాకర్, ఈగ దయాకర్ గుప్తా, వేదాంత భజన మందిరం కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

**ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి**

**రామన్నపేట, విశాల భారతి:** భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ ను వచ్చే నెల జనవరిలో నిర్వహిస్తున్న సందర్భంగా హైదరాబాదులో తార్నాక కేంద్రంగా గల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు రామన్నపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను ఈ పాఠశాలలోనే ప్రాథమికోన్నత విద్యను అభ్యసించి ఈ సంస్థ డైరెక్టర్ స్థాయికి ఎదిగానని ఆనంద వ్యక్తం చేశారు. విద్యార్థులలో శాస్త్రీయ వైఖరిని పెంపొందించడానికి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు ఇన్నోవేషన్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. నీటి వృధా నిర్వహణ, పంట పురుగుల నివారణ పద్ధతులు, మెగ్నీషియం బ్యాటరీ, పేపర్ హోల్డింగ్ మైక్రోస్కోప్లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో మండల కేంద్రంలోని ఆయా పాఠశాలల నుండి సుమారుగా 200 పైగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శనలు `పాల్గొన్నారు.



## దాడులు చేయడం సిగ్గుచేటు

**కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి**

**రామన్నపేట, విశాల భారతి:** రాజకీయంగా ఎదుర్కొలేక కాంగ్రెస్ నాయకుడు బత్తుల కృష్ణ బైక్ అర్ధరాత్రి పెట్రోల్ పోసి తగులబెట్టడం దుర్మార్గంమైన చర్య అని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి అన్నారు. బైక్ తగలబెట్టిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బత్తుల కృష్ణను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ ఫోరమ్ ల అధ్యక్షుడు గుత్తా నర్సిరెడ్డి, మాజీ సర్పంచి మధుబాబు, గోదాసు పృథ్విరాజ్ ,సాల్వేరు లింగం,విజయ్ భాస్కర్, నోముల ప్రవీణ్ కుమార్,బట్టే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## కుట్టు మిషిన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**రామన్నపేట, విశాల భారతి:** మండలంలోని పల్లివాడ గ్రామంలో నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ (NAC) ఆధ్వర్యంలో 19 నుండి 35 సంవత్సరాలు ఉన్న మహిళలకు వారి యొక్క జీవన ఉపాధి కోసం మరియు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా 90 రోజులపాటు ఉచిత కుట్టు మిషను శిక్షణలో భాగంగా గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్యా స్వామి చే మహిళలకు , టీషర్స్ , టైలర్ కు సంబంధించిన వివిధ వస్తువులతో పాటు స్టేషనరీలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని , ఇందులో భాగంగానే ఈ ఉచిత శిక్షణలో నమోదు చేసుకున్న సర్టిఫికెట్ పొందిన వారు తమ ఉపాధిమెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ఉమారాణి గ్రామ పంచాయతీ కార్యదర్శి , NAC(CGS) డెమో ఏనుగు నవ్య తదితరులు పాల్గొన్నారు



## సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయం

**కోదాడ, విశాల భారతి:** కోదాడ పట్టణ అభివృద్ధిలో మాజీ సర్పంచ్ చిట్టబత్తిని సుబ్బరామయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పేర్కొన్నారు. శనివారం సుబ్బరామయ్య 14వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి వారి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సుబ్బరామయ్య సర్పంచ్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ గా విశేష సేవలు అందించారాని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరించారు. నేటి తరం నాయకులు వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు వరప్రసాద్, నరసింహారావు, మామిళ్ళపల్లి శివరామయ్య, వివిధ పార్టీల నాయకులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తినేని సైదేశ్వర రావు, వంగవీటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 30న లోక్ అదాలత్ నిర్వహణ

- వివిధ కేసుల్లో ఉన్న కక్షిదారులు తప్పనిసరిగా హాజరు కావాలి
- జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర ప్రసాద్



**మహబూబాబాద్, విశాల భారతి:** కేసుల పరిష్కారం లో రాజీ మార్గమే సరైనదని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర ప్రసాద్ తెలిపారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేస్తూ ప్రజల ప్రశాంత జీవనం కోసం ఈనెల 30వ తేదీన జిల్లా న్యాయస్థానం ఆవరణలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపడుతున్నందున వివిధ కేసుల్లో ఉన్న కక్షిదారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఈ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో కేసులకు సంబంధించిన ఇరువర్గాల వారు పాల్గొని తమ కేసులను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. ఇది ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమని సదవకాశం గా భావించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేసుల పరిష్కారానికి రాజీమార్గమే సరైనదిగా సూచిస్తూ... ప్రతి పౌరుడు రాజీ మార్గాన్ని ఎంచుకునేందుకు బాధ్యత ఉందని గుర్తుచేస్తూ ఆ దిశగా పునరాలోచన చేయాలన్నారు. కేసుల పరిష్కారంతో ప్రశాంత జీవనం గడిపేందుకు వీలుందని జీవన మార్గం సుగమం అవుతుందన్నారు.



## స్వాములకు అన్నదానం

**గరిడేపల్లి, విశాల భారతి:** మండల కేంద్రంలోని పరెడ్డి గూడెం గ్రామంలో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల అన్నదానం కార్యక్రమంలో భాగంగా 40 వ రోజు లక్కమళ్ళ రాములు ఉపేందర్ స్వామి ఇంటిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వారికి వారి కుటుంబానికి అష్ట అయిశ్వార్యలు ఆయిరు ఆరోగ్యాలు ప్రసాదించాలి అని అయ్యప్పస్వామి దీవెనలు ఎల్లవేళలా మీ పై వుండాలని అయ్యప్ప స్వాములు దీవించారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు సైదులు రామకృష్ణ మట్టయ్య గద స్వాములు శ్యామ్ రామకృష్ణరెడ్డి స్వాములు కన్నె స్వాములు రామాంజి రెడ్డి సంజీవరెడ్డి నిరంజన్ రెడ్డి స్వాములు తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ గ్రీవెన్స్

**సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ పి నాగేశ్వర్**

**రామన్నపేట, విశాల భారతి:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే కన్స్యూమర్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ పి.నాగేశ్వర్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం సీజీఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసాల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. వాటిని డిపార్ట్మెంట్ నియమ నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఇండిపెండెంట్ మెంబర్స్ కే.వెంకట నరేష్, ఆర్.రాజేశ్వరీ,డి.ఈ బి.విజయ భాస్కర్ రెడ్డి, ఏడిఈ.సీహెచ్.నరేష్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**రామన్నపేట, విశాల భారతి:** మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బైకని స్వామి కుతురు వివాహం స్థానిక జెపి గార్డెన్ లో శనివారం జరిగింది. వివాహ వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, బత్తుల కృష్ణ, మాదురి జ్యోతి, కడమంచి సంధ్య స్వామి,మేకల మల్లేశం, మేడి మల్లయ్య, చిల్లర కైలాసం,నాగులంచ నరేశ్, నాంపల్లి నర్సింహ్మా, మహేశ్,లింగస్వామి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలను పునః ప్రతిష్ట చేయాలి



**మహబూబాబాద్, విశాల భారతి:** ప్రధాన కూడళ్ల లో ఉన్నటువంటి మహనీయుల విగ్రహాలను రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో మహనీయుల విగ్రహాలను తొలగించడం జరిగింది. మహబూబాబాద్ బస్టాండ్ ప్రాంగణంలో గల వివేకానంద సెంటర్, కొమరం భీం సెంటర్, ఇప్పుడు అండర్ బిజీగా వెలుగొందుతున్న గతంలో చిన్న గాంధీ సెంటర్, మూడు కోట్ల సెంటర్కు వెళ్లే దారిలో గల సర్వేపల్లి రాధాకృష్ణ సెంటర్ కూడళ్లలో మహనీయుల విగ్రహాలు పెద్దలు ఏర్పాటు చేసి వారి నామకరణం తో బజార్లను పిలవడం జరుగుతుంది. రోడ్ల విస్తరణ కార్యక్రమంలో మహనీయుల విగ్రహాలను తొలగించి కానరాని ప్రదేశముకు తరలించడం జరిగింది. ఆ యొక్క విగ్రహాలను గుర్తుతెలియని దుండగులు కావాలని కొంత ధ్వంసం చేస్తున్నారు. పార్టీల ముఖ్య నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు మహనీయుల జయంతి వర్ధంతి రోజున మాత్రమే గుర్తు చేసుకునే విధంగా కాకుండా జనాభా ఎక్కువగా తిరిగే ప్రాంతాలలో మహనీయుల విగ్రహాలు మహనీయుల చరిత్రలు విద్యార్థులకు, ప్రజలందరికీ మహనీయుల చరిత్రలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కనుక ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయ వలసిందిగా ప్రజలందరి తరపున కోరుతున్నాం.

## అప్రమత్తంగా ఉండాలి



**చిట్యాల, విశాలభారతి:** అనుమానిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిట్యాల ఎస్ఐ రవికుమార్ సూచించారు. తాళం వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడే అనుమానిత వ్యక్తి శనివారం నాడు చిట్యాల రైల్వే స్టేషన్ లో దిగినట్టు సమాచారం అందిందని కావున అట్టి వ్యక్తి చిట్యాల పరిసర ప్రాంతాల్లో, చుట్టు పక్కల గ్రామాల్లో దొంగతనం చేసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఆ వ్యక్తి రైల్వే స్టేషన్ లో దిగినప్పుడు పసుపు రంగు నలుపు చుక్కల చొక్క ధరించి ఉన్నాడని తెలిపారు. ఆ వ్యక్తి కనిపిస్తే చిట్యాల పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై ఇరుగు రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



## క్రీడలతో మానసిక ఉత్సాహం

**మందమర్రి టౌన్, విశాల భారతి:** క్రీడలు విద్యార్థులకు మానసిక ఉత్సాహన్ని కలిగిస్తాయని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ అన్నారు. శనివారం మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో 3వ ఉమ్మడి ఆదిలాబాద్ హ్యాండ్ బాల్ స్కూల్ లీగ్ 2023 అండర్ 17 పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల ప్రారంబోత్సవానికి ఆయనతో పాటు పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని, అంతే కాకుండా శరీరాన్ని దృఢంగా ఉంచడానికి సహాయపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, హ్యాండ్ బాల్ స్టేట్ ప్రెసిడెంట్ గోన శ్యాంసుందర్ రావు, అసోసియేషన్ సెక్రెటరీ కనపర్తి రమేష్, సంజయ్ కుమార్, అసోసియేషన్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.






# పోలీసులు ధైర్యంగా విధులు నిర్వర్తించాలి

**మందమర్రి టౌన్, విశాల భారతి:** పోలీస్ సిబ్బంది అంతా వ్యక్తిగత క్రమశిక్షణ కలిగి, సమాజంలో అసాంఘిక చర్యలను నివారిస్తు.. ధైర్యంగా విధులు ని ర్వర్తించాలని పోలీసు సిబ్బందికి సీఐ మహేందర్ రెడ్డి సూచించారు. శనివారం మందమర్రి సర్కిల్ పరిధిలో ని నాలుగు పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో ఆయన మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో వారాంతపు పరేడ్ నిర్వహించి, పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన రామగుండం సిపి రెమా రాజేశ్వరి, మంచిర్యాల్ డిసిపి సుధీర్ రామ్ నాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసిపి సదయ్య, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం వాలీబాల్ కోర్టును ప్రారంభించి పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవడంతో అలసత్వం తొలగి మానసికంగా ఉల్లాసంగా శారీరకంగా, ఆరోగ్యకరంగా ఉంటారని, పోలీసు సిబ్బంది అందరూ విధిగా రోజులో ఏదో ఒక సమయంలో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై పి చంద్రకుమార్, రామకృష్ణాపూర్ అదనపు ఎస్సై తానాజి, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన
# హామీలను అమలు చేయాలి

**తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షురాలు నీరా కిషోర్.**

**ముషీరాబాద్,విశాలభారతి:** తెలంగాణ ఉద్యమకారుల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిందని తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షురాలు నీరా కిషోర్ అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల నియంత పాలన ఈ ఎన్నికల్లో తొలగిపోవడం సంతోషకరమైన విషయమన్నారు.

గత నెల రోజుల క్రితం ప్రజా సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ప్రజా సమితి తో పాటు తెలంగాణ ఉద్యమకారులు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి మద్దతు ఇస్తామని వారికి విశ్వాసం కలిగించమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 30 రోజుల్లో ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ఒక ప్రత్యేక కమిటీ వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ స్వామి, ప్రధాన కార్యదర్శి సనావుల్లా,కోళ్ల జనార్ధన్, సాజిదా సికందర్,అశోక్ కుమార్, శ్రీహరి, రామిరెడ్డి ,దయానంద్, లక్ష్మయ్య ,దేశ్పాండే, రాందాస్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విమర్శించే హక్కు బిఆర్ఎస్ కు లేదు

**రేపాల ఎంపీటీసీ సోమపంగు మోహన్**



**మునగాల, విశాల భారతి:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి పట్టుమని పది రోజులు కాకముందే అనేక రకాలుగా విమర్శించడం సరికాదని రేపాల ఎంపీటీసీ సోమపంగు మోహన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని దివాలా దించడమే గాక ఎమ్మెల్యేలు, ఎంపీలు దోచుకొని దాచుకొని ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు.నోటికొచ్చిన హామీలన్నీ ఇవ్వటమే కాక పేద ప్రజలకు కావలసిన కనీస అవసరాలను తీర్చలేకపోయినా టిఆర్ఎస్ గత ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమేంటి ప్రజలు ఇచ్చిన తీర్పుని గౌరవించడం చేతగాని మీకు లోకల్ బాడీ ఎన్నికల్లో మరొకసారి బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు.



# సిఐటియుని గెలిపించేందుకు కార్మికుల ఆసక్తి

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ఇన్ని రోజులుగా అనుభవించిన ఒత్తిడిని కాదంటూ సిఐటియు వైపు అన్ని ఏరియాలలో కార్మికులు అడుగులేస్తున్నారని.. ఇదే స్ఫూర్తితో అన్ని ఏరియాలలో ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను సిఐటియు నాయకులు కోరారు. శనివారం మందమర్రిలోని కేకే 5 గనిపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిట్ సెక్రటరీ సంకె. వెంకటేష్ ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ.. సింగరేణిలో కార్మికుల మనసులో ఉన్న సిఐటియుకు చేరికలతో గెలుపులో భాగస్వామ్యం అవుతున్న కార్మికులకు విప్లవ జేజేలతో స్వాగతం పలికారు. సిఐటియుగా గెలిస్తే చెప్పిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. స్వచ్ఛందంగా సిఐటియు చేస్తున్న పోరాటాలను గమనించి ఆ పోరాటాలకు థామస్ భాగస్వామ్యం అవుతామని మైనింగ్ స్టాఫ్ నుండి చంద్రశేఖర్ బండారి తిరుపతి ఫోర్ మెన్లు సిద్ధాంత్, కుమార్, వంశీ కృష్ణ, రాజు, సాయి శివ, విద్య సాగర్, రాంబాబు లను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వారికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, కాంటాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు దూలం శ్రీనివాస్, వివిధ గనుల పిట్ సెక్రటరీలు పాల్గొన్నారు.



# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి**

**సైదాపూర్, విశాల భారతి:** విద్యార్థులు విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వమును అలవర్చుకోవాలని.. ఏదైనా సబ్జెక్టులో టాపిక్ అర్థం కాకుంటే నేరుగా ఉపాధ్యాయులను అడగాలని అడిగేంత వరకే అజ్ఞానివని అడిగిన తర్వాత విజ్ఞానీవి అవుతారని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి అన్నారు. మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు ఎలా సాధించవచ్చు.. జీవితంలో ఎలా ఎదగాలి అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొట్ల రామస్వామి మాట్లాడుతూ తల్లిదండ్రులకు రుణపడి ఉండాలని.. తల్లి ఉన్నంతకాలం ఆకలి తెలియదని నాన్న ఉన్నంతకాలం బాధ్యత తెలియదని అన్నారు. ఉన్నత స్థానానికి ఎదగాలంటే ఉన్న స్థానాన్ని వదలాలని అందుకు తగిన కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. కష్టాలు వచ్చేటివి మిమ్మల్ని కష్టపెట్టడానికి కాదని వాటిని అధిగమిస్తే మీకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్, శాంత కుమార్ సింగ్, భక్తు రాజకుమార్, పోగుల విజయ కుమార్, గూడెం అంబిక, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల సేవలు అమోఘం

**స్త్రీ,శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి.**

**షాద్ నగర్విశాలభారతి:** అంగన్వాడీల సేవలు అమోఘమని వారు చేస్తున్న సేవలు గర్భిణీ స్త్రీలకు,చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని స్త్రీ,శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ వారి కార్యక్రమాలపై, దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం వారి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో తగిన సదుపాయాలు ఉండేటట్టుగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ దిలీప్, డిడబ్లుఓ పద్మజ, మంచాల్ జడ్పీటీసీ నిత్య నిరంజన్ రెడ్డి, కందుకూరు జడ్పిటిసి జంగారెడ్డి, జిల్లా సిడిపిఓ అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం అధికారులు పాల్గొన్నారు.



# మాడ్రన్ రైతు కిచెన్ హోటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో మాడ్రన్ రైతు కిచెన్ హోటల్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డిలు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్ లకు నాణ్యమైన భోజనం,పదార్థాలు అందించాలని సూచించారు.హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల, జడ్పీటీసీ లను యాజమాన్యం శాలువతో సన్మానించింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గిరియాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమగళ్ల రమేష్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కోడూరు రాములు,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయ, కాంగ్రెస్ నాయకులు కర్ణాకర్ రెడ్డి,రవీందర్ గౌడ్,సురేష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, నిర్వాహకులు రంగారెడ్డి,మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు..

**ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్.**

**ముషీరాబాద్,విశాలభారతి:** ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతాయని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. సీసన్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డా. హరి చరణ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రారంభించి మాట్లాడారు. ఆప్ పాలిత రాష్ట్రాల్లో అన్ని వర్గాల ప్రజలకు విద్య, విద్యుత్, నీరు తోపాటు వైద్యం కూడా ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. మధుమేహం వంటి దీర్ఘకాలం వ్యాధిగ్రస్తులకు ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సహాయం 10 లక్షలకు పెంచడం అభినందనీయమే కానీ మొత్తం వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందజేయాలని అయన కోరారు. ప్రతిఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య రక్షణకు కృషి చేయాలని మరో నాయకులు శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.మన తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, పుట్ట పాండురంగయ్య, అధికార ప్రతినిధులు ఆఫస, పరీక్షణ్, జావీద్ షరీఫ్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్, నేతలు రాకేష్ సింగ్, కొడంగల్ శ్రీనివాస్, జైసింగ్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ సాధనకు 21న చలో ఢిల్లీ

- **మోడీ ప్రభుత్వం పై మాదిగల తిరుగుబాటు**
- **చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ**

**భీమదేవరపల్లి,విశాలభారతి:** ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈనెల 21న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించి బీజేపీ మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా మాదిగలంతా సిద్ధపడాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వంపై తిరుగుబాటుకై ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద లక్షలాదిగా తరలివచ్చి మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలకు శనివారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట చలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో అంబాల చక్రపాణి మాట్లాడుతూమాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ విషయంలో వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట తప్పిన బిజెపి పార్టీకి మోడీ ప్రభుత్వం కమిటీల పేరుతో ఎస్సీ వర్గీకరణ విషయంలో కాలయాపన చేస్తుందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించి నిజంగా మోడీ ప్రభుత్వానికి మాదిగలపై ఉన్న చిత్తశుద్ధితో నిరూపించుకోవాలని సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ముల నాగేష్, గడిపె రాజు, గడిపె వీరస్వామి, అయిలయ్య, అంబాల రాజు, రమేషు, చిరంజీవి, పచ్చునూరి సదానందం, తాళ్లపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# సహకారం ద్వారా సమృద్ధి

- **సహకార సంఘాల అభివృద్ధికి కేంద్రం పటిష్ట చర్యలు**
- **నాబార్డ్ సహకారంతో సహకార సంఘాలకు శిక్షణ కార్యక్రమాలు**

**కరీంనగర్, విశాల భారతి:** మానవవనరుల అభివృద్ధిలో నేషనల్ కౌన్సిల్ ఫర్ కోపరేటివ్ ట్రైనింగ్ న్యుఢిల్లి నూతన విధానాలను అనుసరిస్తోందని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ఎల్ఎన్ టి. శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లో మీడియాతో ఆయన మాట్లాడారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో నిర్వహించబడుతున్న సంస్థ నేషనల్ కౌన్సిల్ ఫర్ కోపరేటివ్ ట్రైనింగ్ న్యూఢిల్లి సంస్థ అని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోను ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణముగా కార్యకలపములను నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న "సహకారం ద్వార సమృద్ధి అనే కార్యక్రమం" జాతీయ సహకార విధానం" ముసాయిదా రూపకల్పనలో ఎన్సిసిటి ప్రముఖపాత్ర వహిస్తుందన్నారు. ఈ సంస్థ ద్వార 202223 సం.లో దేశవ్యప్తంగా 3287శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాబడగా 2,01,507మంది సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు. రానున్న రోజులలో సహకార రంగంలో అవసరమగు పరిశోధనలు, అధ్యయనాలను ప్రోత్సహించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. సహకార సంఘముల ఆర్థిక బలోపేతానికి అవసరమగు చర్యలు,అదేవిధముగా ఆయా రాష్ట్రాల సహకార సంఘముల చట్టంలో తీసుకురావలసిన మార్పులు,సంబందిత మోడల్ బైలాస్ ని రూపొందించడములో, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న విధానములపై అన్ని రాష్ట్రములలోను అవగాహన సదస్సుల ఏర్పాటులో ఈ సంస్థ ప్రముఖ పాత్రను పోషిస్తున్నదని తెలిపారు.




## ఓయూలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే
# కిషోర్ పుట్టినరోజు వేడుకలు

సికింద్రాబాద్,విశాలభారతి:

ఓయూలో ఘనంగా తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా.గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్వీ నేత బాలెంల అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఆర్ట్స్ కళాశాల అవరణలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెల్పుకొండ వెంకటేష్ బి.ఆర్.ఎస్ వి రాష్ట్ర కార్యదర్శిలు జంగయ్య,కాటం శివ,నాగారం ప్రశాంత్,నాగేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ చారి,నవీన్,శివ,నాగేందర్,పూజ,శృతి పాల్గొన్నారు.




## 'సలార్' ఫస్ట్ టికెట్ కొనుగోలు చేసిన ఎస్ఎస్ రాజమౌళి

రెబల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ సలార్ సీజ్ ఫైర్' విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డొమస్టిక్, ఓవర్సీస్ ప్రాంతాలలో గ్రౌండ్ బ్రేకింగ్ కలెక్షన్లు సాధించడానికి సిద్ధంగా వుంది. ప్రభాస్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ 'బాహుబలి' ని అందించిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి 'సలార్' ఫస్ట్ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. నైజాంలో సినిమాను విడుదల చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఫోటోను షేర్ చేస్తూ..."ప్రైడ్ అఫ్ ఇండియన్ సినిమా. @ఎస్ఎస్ రాజమౌళి నైజంలో ఇండియన్ బిగ్గెస్ట్ యాక్షన్ ఫిల్మ్ #సలార్ ఫస్ట్ టిక్కెట్‌ను టీమ్, నిర్మాత #నవీన్ యెర్నేని నుండి కొనుగోలు చేసారు. @MythriOfficial ద్వారా నైజాం విడుదల. బుకింగ్‌లు భారీ వేడుకలతో అతి త్వరలో గ్రాండ్ గా ఓపెన్ అవుతాయి'' అని తెలియజేశారు మేకర్స్ షేర్ చేసిన ఫోటోలో రాజమౌళి తో పాటు ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రశాంత్ నీల్, మైత్రీ నవీన్ యెర్నేని, హోంబలే ఫిలిమ్స్ విజయ్ కిరంగదూర్ వున్నారు. హైదరాబాద్ RTC X రోడ్స్‌లోని సంధ్య 70 MMలో 7 AM షో కోసం రాజమౌళి టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ నైజాం అంతటా రికార్డ్ స్థాయి సెంటర్లలో సలార్ రిలీజ్ చేస్తున్నారు.

## శృతి హాసన్ గ్రిప్పింగ్ క్యారెక్టర్ పోస్టర్ ఫస్ట్ లుక్



వరుస హిట్‌లతో పాన్ ఇండియా ఫేమ్ సంపాదించిన అడివి శేష్, తన అప్ కమింగ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా #SeshExShruti కోసం హీరోయిన్ శ్రుతి హాసన్‌తో జతకట్టనున్నారు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కనున్న ఈ గ్రాండ్ ప్రాజెక్ట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, అమెరికాలో పుట్టి పెరిగిన షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఒక్కో పోస్టర్‌తో క్యూరియాసిటీ మరింతగా పెరుగుతోంది! ఈ చిత్రం నుండి శృతి హాసన్ ఫస్ట్ గ్లింప్స్ శనివారం విడుదల చేశారు.ఈ గ్లింప్స్ సినిమా డైనమిక్ ప్రపంచంలోకి స్నీక్ పీక్‌ను అందిస్తోంది. శృతి హాసన్ స్వయంగా పరిచయం చేసిన అడివి శేష్ క్యారెక్టర్ పోస్టర్ తర్వాత ఈ కొత్త పోస్టర్ మూవీ రెండవ విజువల్ ఎస్సెట్. ఈ తాజా



పోస్టర్‌లో, శ్రుతి హసన్ తన కళ్ళలో కోపం, ఆవేశాన్ని వ్యక్తం చేస్తూ, ఇంటెన్స్ ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకర్షిస్తుంది. ఈ సినిమా టైటిల్‌ను డిసెంబర్ 18న అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు. అడివి శేష్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో శ్రుతి హాసన్ పోస్టర్ ని పంచుకున్నారు. "ఆమె కళ్లలో కోపాన్ని చూడండి! టైటిల్, ఫస్ట్ లుక్ డిసెంబర్ 18న విడుదల. SeshEXShruti. @shrutzhaasanతో కలిసి పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది. బ్యుటీఫుల్ హార్ట్. బ్యుటీఫుల్ సోల్. అద్భుతమైన కెమిస్ట్రీ కోసం ఎదురు చూస్తున్నాను'' అని రాశారు. అడివి శేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్ 'మేజర్' బ్లాక్ బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు చేస్తున్న మెగా ప్రాజెక్ట్ అడివి శేష్ కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది.



## 'మాయవన్' లో నీల్ నితిన్ ముఖేష్

హీరో సందీప్ కిషన్, క్రియేటివ్ డైరెక్టర్ సివి కుమార్ వారి కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్ట్ జెడ్/మాయవన్‌లో తర్వాత రెండవ భాగం కోసం రెండవసారి చేతులు కలిపారు. 'మాయవన్' అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ సీక్వెల్ ను ఎకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈ చిత్రాన్ని అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పిస్తోంది. రాంబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. కిషోర్ గరికిపాటి (జికె) ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, సాహో ఫేమ్ నీల్ నితిన్ ముఖేష్‌ను కీలక పాత్రలో నటిస్తున్నారని మేకర్స్ కొత్త అప్‌డేట్‌ను అందించారు. సందీప్ కిషన్, నీల్ ఇద్దరూ ఈ సినిమాలో యాక్షన్‌ప్యాక్డ్ పాత్రలను పోషించడానికి కొత్తగా మేక్ఓవర్ అవుతున్నారు. నీల్ తన పాత్ర కోసం తన డిక్షన్‌పై వర్క్ చేస్తున్నారు. బరువు కూడా తగ్గుతారు. మాయావన్‌లో సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. పలు ఓటీటీ సిరీస్‌లలో నటించిన ఆకాంక్ష మాయావన్‌తో వెండితెర ఎంట్రీ ఇస్తోంది.

## హనీమూన్ ఎక్స్ ప్రెస్ పోస్టర్ లాంచ్ చేసిన అక్కినేని నాగార్జున



ఎన్ ఆర్ ఐ ఎంటర్టైన్మెంట్స్ (యు ఎస్ ఎ) (NRI Entertainments (USA)) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (New Reel India Entertainments Pvt Ltd) పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్ గా నటించిన చిత్రం "హనీమూన్ ఎక్స్‌ప్రెస్". తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కె కె ఆర్ మరియు బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీ ని నిర్మించారు. బిగ్ బాస్ సెట్ లో ప్రత్యేకమైన "కింగ్" రూమ్ లో 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' చిత్రం మొదటి పోస్టర్ ను కింగ్ నాగార్జున గారు విడుదల చేసారు. అనంతరం అక్కినేని నాగార్జున మాట్లాడుతూ "దర్శకుడు బాల నాకు సుపరిచితుడు. అన్నపూర్ణ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ కి డీన్ గా వ్యవహరించి, హాలీవుడ్ సినీ నిర్మాణ పరిజ్ఞానాన్ని మా విద్యార్థులకు పంచి ఇచ్చారు. అంతేకాక, మా విద్యార్థులకు, అధ్యాపకులకు 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' చిత్రం లో అవకాశాలు ఇచ్చాడు. ఈ చిత్ర కథ వినోదాత్మకంగా సమాజానికి చక్కని సందేశం కలిగి ఉంది. కళ్యాణి మాలిక్ గారి పాటలు అద్భుతంగా రొమాంటిక్ గా వచ్చాయి. ఈ చిత్రం తప్పకుండా విజయం సాదించాలి" అని కోరుకున్నారు. దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ "నేను లాస్ ఏంజిల్స్ లో ఉంటూ ఎన్నో హాలీవుడ్ చిత్రాలకి పని చేశాను కానీ తెలుగు సినిమా చేయాలి అనేది నా కల. శ్రీమతి అక్కినేని అమల గారి ప్రోత్సాహం అందయా తెలుగు... అమల గారు మరియు నాగార్జున గారి ప్రోత్సాహంతో టాలీవుడ్ లో అరంగేట్రం చేశాను. నాకు ఎప్పుడు సపోర్ట్ గా ఉంటూ నన్ను ప్రోత్సహిస్తూ నా చిత్రం యొక్క మొదటి పోస్టర్ ను విడుదల చేసిన కింగ్ నాగార్జున గారికి నా కృతజ్ఞతలు .



## మాస్ మహారాజా కా క్లాస్ మహారాణి భాగ్యశ్రీ బోర్సే

మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ అప్ కమింగ్ సినిమాలోకి క్లాస్ మహారాణి వచ్చారు. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటుస్తోంది. ఈ చిత్రంతో భాగ్యశ్రీ బోర్సే టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. మేకర్స్ రిలీజ్ చేసిన క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో భాగ్యశ్రీ చాలా గ్లామరస్ గా వుంది. చీరలో చాలా క్లాసీగా, అందంగా కనిపించింది. హరీష్ శంకర్ హీరోయిన్స్ ని అద్భుతంగా చూపిస్తారు. రవితేజ, భాగ్యశ్రీల క్లాస్, మాస్ కాంబినేషన్ ప్రేక్షకులని అలరించబోతుంది. రవితేజ, హరీష్ శంకర్ ముచ్చటగా మూడోసారి కలసి చేస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో, ట్రేడ్ లోనూ చాలా క్రేజ్ వుంది. ఈ చిత్రంలో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

## గూఢచారి 2 చాలా మ్యాసివ్ మూవీ... ఆడియన్స్ ని అద్భుతంగా అలరిస్తాయి

: హీరో అడివి శేష్



యంగ్ డైనమిక్ హీరో అడివి శేష్ వైవిధ్యమైన చిత్రాలతో వరుసు బ్లాక్ బస్టర్ విజయాల్ని అందుకుంటూ పాన్ ఇండియా ఫేం సంపాదించుకున్నారు. హిట్ 2, మేజర్ లాంటి సెన్సేషనల్ హిట్స్ తర్వాత ప్రస్తుతం గూఢచారి2, అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న #SeshExShruti లాంటి మరో రెండు బిగ్గెస్ట్ పాన్ ఇండియా చిత్రాలతో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతున్నారు. ఆదివారం( డిసెంబర్ 17) అడివి శేష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా విలేకర్లతో ముచ్చటించారు అడివి శేష్. ఆ విశేషాలివి.. -2023 మొత్తం ప్రిపరేషన్ లోనే గడిచింది. గూఢచారి 2 తో పాటు నేను, శ్రుతి హాసన్ కలిసి చేస్తున్న సినిమాకి రైటింగ్, ప్రిపరేషన్ ఇలా చాలా వర్క్ చేశాం. -నా జర్నీ ఎక్కడివరకూ వచ్చిందనే దాని కంటే ఆ జర్నీని ఎంత నందిస్తున్నామనేది ముఖ్యం. చాలా కాలం ఇది చేయాలి, అది చేయాలనే పరుగులోనే ఉండిపోయాను. దీంతో జ్ఞాపకాలు ఉండేవి కాదు. దేనిని ఆస్వాదించే సమయం వుండేది కాదు. ఇప్పుడు అనుభూతి చెందాలని కోరుకుంటున్నాను. అందుకే దేనిపై ఎక్కువ ఒత్తిడి తీసుకోను. ప్రేక్షకులు అభిమానం, ఆదరణ వారు చూపిన ప్రేమ వలన సాధ్యపడింది. ఇది ఖచ్చితంగా మన హార్డ్ వర్క్ వలన సంపాదించామని చాలా ఆనందంగా వుంది. జి2 చాలా మ్యాసీవ్ ఫిల్మ్. ఐదు దేశాల్లో జరిగే కథ. ఆ స్కేల్ స్పాన్ కి హిందీ ఆడియన్స్ ఖచ్చితంగా నచ్చుతుందని నమ్మకం వుంది. శ్రుతి హాసన్ తో చేస్తున్న సినిమా ప్రోపర్ గా హిందీ, తెలుగు.. రెండు భాషల్లో సెపరేట్ గా షూట్ చేస్తున్నాం. కల్చర్ ప్రకారం ప్రతి సీన్ ట్రీట్మెంట్ కూడా డిఫరెంట్ గా వుంటుంది. నటీనటీనటుల ఎంపికలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. తెలుగు, హిందీ .. రెండు భాషలపై పట్టువున్న నటులని ఎంపిక చేశాం. -నిజానికి సినిమా కోసం ప్రయాణం మొదలైయింది. కానీ ఆ కుటుంబం నాలో భాగమైపోయింది. అంకుల్, అంటీ నాకు ఫ్యామిలీలా అయిపోయారు. ఇది ఎప్పటికీ నాతో వుంటుంది. 26/11 కి ముంబై వెళ్లాను. రోజంతా వాళ్లతో వున్నా. నేను గుడ్ యాక్టర్, గ్రేట్ రైటర్, బ్యాడ్ డైరెక్టర్ అని ఫీలౌతా.(నవ్వుతూ) దర్శకుడికి చాలా ఓర్పు కావాలి. నేను ప్రతిది మనసుతో ఆలోచిస్తాను. అది నటుడిగా చేయాల్సిన పని. కానీ దర్శకుడు మెదడుతో అలోచించాలి. అదొక డిఫరెంట్ స్కిల్ సెట్. నేను యాక్టింగ్ రైటింగ్ ప్రిఫర్ చేస్తాను. నేను రాసే కథలు కూడా కేవలం నా కోసమే. ఇప్పుడు చేస్తున్న రెండు సినిమాల తర్వాత కేవలం నటుడిగానే మరో రెండు చిత్రాలు చేయబోతున్నాను. ఇండస్ట్రీలో డబ్బులైన సంపాధించవచ్చు. మంచి సినిమాలైన చేయొచ్చు. చాలా అరుదుగానే కొంతమందికే మంచి సినిమాలపై డబ్బు చేసుకోవడం కుదురుతుంది. నాకు మనీ మీద పెద్ద క్రేజ్ లేదు. ఫ్రెండ్స్ కూడా ఈ విషయంలో నన్ను తిడతారు( నవ్వుతూ) అందుకే సహజంగానే కేవలం మంచి సినిమాపైనే దృష్టి వెళ్ళిపోతుంది. నా దృష్టి ఎప్పుడూ సినిమా చూస్తున్న ఆడియన్స్ ఎలా ఫీలౌతారనే దానిపైనే వుంటుంది. సక్సెస్ వచ్చిన ఫెయిల్యూర్ వచ్చిన చాలా సెలక్టివ్ సినిమాలే చేస్తున్నాను.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.